


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 84 | పేజీలు : 8 | వెల : రూ.2/- మంగళవారం 21 ఏప్రిల్ 2026 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో

# అన్న క్యాంటీన్లు


### విజయవాడ పటమటలో అన్నక్యాంటీన్ ప్రారంభం

### ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించామన్న చంద్రబాబు






**విజయవాడ,మన జనప్రగతి ఏప్రిల్ 20:** ప్రతి ఒక్కరి కడుపు నిండాలని.. ఎవరూ ఆకలిలో ఉండకూడదనేదే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్న ఎన్టీఆర్.. తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాదం కార్యక్రమం స్ఫూర్తితో ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం విజయవాడ పటమటలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు దంపతులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేద వారికి కేవలం దానం చేసినట్లుగా కాకుండా, వారు గౌరవ ప్రదమైన వాతావరణంలో.. శుభ్రమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పొందేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అని చెప్పారు. ?ఇక్కడ ప్రత్యేకమైన క్యాంపస్, కాంపౌండ్ వాల్, పరిశుభ్రమైన మిగతా2లో...



## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

### ● అధ్యక్షుడు లీజె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఏప్రిల్ 20:**భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మిగతా2లో...

## చంద్రబాబుకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

### నేడు పులివెందుకు జగన్ రాక



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 20:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మిగతా2లో...

## 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ



**ఇరాన్, మన జనప్రగతి ఏప్రిల్ 20:**హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మిగతా2లో...

## ప్రజలకు సేవచేయడమే బాబు తపన

### ● కొడుకు అయినందుకు గర్విస్తున్నా... ● ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి

### ● టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మిగతా2లో...

## కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

### ● కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది? ● కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న ● సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం ● ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు ● బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం ● ప్రాణహిత-చేవేళ్ల పూర్తిచేస్తాం

### ● మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష



**కాళేశ్వరం,మన జనప్రగతి ఏప్రిల్ 20:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభిస్తామని హెచ్చరిం చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిం చారు. రూ. 198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టీ ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతినిధుల సమక్షంలో ప్రాజెక్టులో మిగతా2లో...

## మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

### - జగిత్యాల సభలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



**జగిత్యాల,మన జనప్రగతి ఏప్రిల్ 20:** గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సిపాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగున్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరున్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామాబాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. మిగతా2లో...



## ఎన్డీఎతోనే అభివృద్ధి సాధ్యం

### - ఎంజిఆర్, ఎన్టీఆర్ మంచి మిత్రులు

### - తమిళనాడు ప్రచారంలో చంద్రబాబు

**కోయంబత్తూరు,మన జనప్రగతి ఏప్రిల్ 20:** ఏపీకి, తమిళనాడుకు ఎనలేని అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనకున్న రాజకీయ అనుభవంలో ఎంతోమంది నాయకులను చూశానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం అరుదైన వ్యక్తి అని ప్రశంసించారు. మిగతా2లో...

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

### - బస్సు బోల్తాపడి 15మంది మృతి



**శ్రీనగర్,మన జనప్రగతి ఏప్రిల్ 20:** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను మిగతా2లో...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
21 -04-2026

# పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. కేవలం రూ.5లకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజనం అందిస్తున్నారని వివరించారు. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, రోడ్లు ఊడ్చేవారు, ఇతర సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఫౌండేషన్ వారు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించా మన్నారు. త్వరలోనే మరో 5 క్యాంటీన్లు ప్రారంభించి.. వాటి సంఖ్యను 274 కు చేర్చనున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో రూ.76 లక్షల వ్యయంతో మూడు పూటలా ఉచిత భోజనం అందించేందుకు ముందుకు వచ్చిన తన సతీమణి నారా భువనేశ్వరిని చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా.. ఒక పూట భోజనం లేదా ఒక రోజు క్యాంటీన్ ఖర్చును భరించడం ద్వారా ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నామ న్నారు. ఇది కేవలం ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రజలందరూ ఒక స్ఫూర్తితో కలిసి రావాల్సిన వేదిక ఇది అని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునే కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాల్సి ఉందన్నారు. ఇది కేవలం ఒక పూట ఆహారం అందించడంతో ముగిసిపోయేది కాకూడదని.. ప్రజల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. వారిని మనతో సమానంగా అన్ని రంగాల్లో పైకి తీసుకురావాల్సి ఉందని చెప్పారు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానత లను తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే నిజమైన ప్రజాస్వామ్యం, సమాజానికి స్ఫూర్తి కూడా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటేనే 'అన్నపూర్ణ' అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎవరూ కూడా ఆకలితో అలమటించ కూడదన్నారు. గత ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే 'అన్న క్యాంటీన్లను' మూసివేసిందని విమర్శించారు. భోజనం పెట్టే వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం వారి ప్రవర్తనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్అండ్‌టీ గెస్ట్ హౌజ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్‌రావు, వినోద్‌కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోనని భయంతోనే హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్‌బీ చౌహాన్‌లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.35,800 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.11,750 కోట్లు ఖర్చు చేశాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఊరు, పేరు మార్చి అంచనా వ్యయాలను పెంచి తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం వద్దకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో అతి తెలివి తేటలకు పోయి బీఆర్ఎస్ నేతలు సమీపంలోనే బహిరంగసభ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి చేరిండు... జీవన్‌టోన్ దొరికిందనీ, కండలు పెరుగుతా యని భావించిన బీఆర్ఎస్ నేతలు ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారని ప్రశ్నిం చారు. బీజేపీ నేతల కాళ్లు మొక్కి విచారణ నుంచి తప్పించుకోవడానికే హరీశ్‌రావు ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్ఎస్ ఆపిన ప్రాజెక్టును పూర్తిచేసి ప్రాణహిత నుంచి చేవేళ్లకు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును హరీశ్‌రావు నిక్కరు తొడుక్కోక ముందే కాంగ్రెస్ ప్రారంభిం చిందన్నారు. సమావేశంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ పరిశ్రమశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు. **కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణం..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. సోమవారం క్షేత్ర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరాభివృద్ధి పనులకు, అలాగే రూ.3.70 కోట్లతో నిర్మించనున్న నూతన బస్టాండ్ భవనానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

# ఎన్డీఎతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

దేశ గౌరవాన్నిమోదీ నిలబెట్టారని కొనియాడారు. మహిళలకు మోదీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. సోమవారం తమిళనాడులోని ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. థళ్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి నగేష్ తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు చెప్పారు. తన పుట్టినరోజున ఇక్కడకు వచ్చానని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. పుట్టిన రోజున ఇక్కడికి వచ్చానంటే ప్రాధాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. తమిళనాడులో ఈసారి జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నాయకులను ప్రజలు గెలిపించాలని కోరారు. తమిళభాషకు ఎంతో ప్రాధాన్యం ఉందని ఉద్ఘాటించారు. మనందరికీ మదరాసు రాజధానిగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. తమిళ ప్రజలంటే క్రమశిక్షణ, శ్రమ కలిగిన వారు.. వారి విజయానికి అదే సూత్రమని చెప్పారు. ఎంతోమంది ప్రముఖులు, చరిత్రకారులు తమిళనాడు వారు ఉన్నారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ద్రవిడ భాషలను ప్రోత్సహించారని చెప్పుకొచ్చారు. ద్రవిడ యూనివర్సిటీని ప్రారంభించారని ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ కూడా తమిళనాడులోనే జీవించారని.. తనకు పెళ్లి జరిగింది కూడా తమిళనాడులోనేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే అని చంద్రబాబు అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బాబు జన్మదిన వేడుకలు

## కేక్ కటింగ్‌లు, రక్తదాన శిబిరాలు

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

**అమరావతి,మన జనప్రగతి ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. చంద్రబాబు జన్మదినం సందర్భంగా అనంతపురంలో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా కళ్యాణదుర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మెగా రక్తదాన శిబిరానికి వేలాదిగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఇప్పటికే ఐదు వేల మందికి పైగా రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్



ట్రస్ట్, రెడ్ క్రాస్‌తో పాటు పలు జిల్లాలకు చెందిన స్వచ్ఛంద రక్తదాన సంస్థలు పాల్గొన్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ప్రాంతంలో ఆనం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి కూటమి పార్టీల నేతలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ఆనం కుటుంబసభ్యులు మహాయజ్ఞం నిర్వహించారు. పది వేల మంది మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం, అరాచకం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. భారతదేశ రాజకీయాలు చంద్రబాబు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలుగుజాతి రాజకీయాలలో చంద్రబాబు ఒక చరిత్ర అని చెప్పుకొచ్చారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సీబీఎన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు చంద్రబాబు చిత్ర పటానికి మూడువందల బిందెల కృష్ణా జలాలతో మహిళలు అభిషేకం చేశారు. వంద ట్రాక్టర్లతో సీఎం చిత్రాలతో పల్లకీలతో ఊరేగింపు, భారీ బైక్, ఈ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు పేరుమీద నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి.. సుమారు వెయ్యి మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాలుగు మండలాల్లో పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజనం పంపిణీ చేశారు.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మిన రల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# చంద్రబాబుకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబుగారూ.. మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన దీర్ఘాయుష్షు మీకు కలగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ ఖాతాలో వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. చంద్రబాబు నాయుడికిది 76వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుంటేవైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం పులివెందులలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. తన పర్యటనలో బాగంగా వైఎస్ జగన్ మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకుంటారు. అక్కడ భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. మరుసటిరోజు22న ఉదయం పులివివెందుల నుంచి బయలుదేరి లింగాల మండలం ఇప్పట్ల వెళతారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నేత సుధాకర్ రెడ్డి ఇటీవలె మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని వైఎస్ జగన్ ఓదార్చనున్నారు. తిరిగి పులివెందుల క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ప్రవిజాదర్బార్ నిర్వహిస్తారు. 23వ తేదీన ఉదయం పర్యటన ముగించుకుని పులివివెందుల నుంచి తిరుగు పయనమవుతారు.

# 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

(మొదటి పేజీ తరువాయి)

లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మూజ్‌కు సమీపంలో ఉంటుందని చెప్పింది.యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

(మొదటి పేజీ తరువాయి)

పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు.మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకు రాలేదనిమండిపడ్డారు.ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టింద్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
21 -04-2026

# అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 20:-** అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా చివరి రోజు సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియం కారిడార్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20 వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. “సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ టుగెదర్ ఫర్ ఫైర్ ప్రివెన్షన్” అనే ప్రధాన థీమ్‌తో ఈ కార్యక్రమాలు నిర్వహించి, అన్ని వర్గాల ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన కల్పించామన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అపార్ట్మెంట్ లలో, కార్యాలయాల్లో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక శాఖ అత్యవసర సేవ నంబర్ 101 కు సమాచారం అందించడం ద్వారా వేగవంతమైన సహాయం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. సమయస్ఫూర్తి, అప్రమత్తత తో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణ, తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఏ.డి.ఎఫ్.వో చిన్న బజారి, లీడింగ్ ఫైర్ మ్యాన్ రంగస్వామి, వెంకటరాముడు, కార్యాలయ సిబ్బంది మల్లికార్జున, రామాంజనేయులు, నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకుడు విశ్వగురు మహాత్మా బసవేశ్వర: జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 20:-** విశ్వ గురుమహాత్మా బసవేశ్వర తన జీవితాంతం సౌభ్రాతృత్వం, సమానత్వం అనే విలువలను ఆచరణలో పెట్టి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సెట్కూర్ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర 893వ జయంతిని పురస్కరించుకొని వీరశైవ సంఘం నాయకులు, అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ మహాత్మా బసవేశ్వర చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వర అని కొనియాడారు. కర్ణాటక రాష్ట్రం బాగేవాడి లో జన్మించిన మహాత్మా బసవేశ్వర బసవన్న వచ్చిన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాండ్ల శ్రీధర్, జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారి భూపతి రావు, రాష్ట్ర వీరశైవ ఐక్య వేదిక అధ్యక్షులు మల్లికార్జునప్ప, ఉపాధ్యక్షులు వీర శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, రాష్ట్ర జంగమ సంక్షేమ సమాజం అధ్యక్షులు మల్లికార్జునయ్య, వీరశైవ సాధికార సమితి కన్వీనర్ టి.డి.పి శివరాజు, యాగంటీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు



**దేవనకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:-**ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప దేవనకొండలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థిస్తూ స్వామివారికి 101 టెంకాయలు సమర్పించారు.ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో భాగంగా అనేక గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించడం, విద్యుత్ సదుపాయాలు అందించడం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్వంత నిధులను కూడా వినియోగిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న మానవతావాది అని కొనియాడారు.అలాగే జల జీవన్ మిషన్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నారని, భూగర్భ జలాలను పెంపొందించేందుకు భారీ స్థాయిలో ఇంకుడు గుంతలు తవ్వించిన అపర భగీరథుడిగా ఆయనను అభివర్ణించారు. ప్రజల శ్రేయస్సే తన లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళ, ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బి. సరోజతో పాటు నాయకులు బడేసాబ్, ఎ. ఉచ్చీరప్ప, బి. రామాంజినేయులు, జి. వీరేష్, నాగరాజు, సతీష్, బాలు, బ్రహ్మ, పెద్ద య్య, చిన్న రాముడు, లక్ష్మన్న, శివశంకర్, సిద్దప్ప తదితరులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెదొడ్డి వద్ద సుంకులమ్మ అవ్వ ప్రతిష్ట వైభవంగా



**దేవనకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:-**దేవనకొండ మండలం పల్లెదొడ్డి గ్రామానికి సమీపంలో వెలసిన సుంకులమ్మ అవ్వ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గిరకబండ పోటీలు నిర్వహించగా, భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమం శాంతియుతంగా సాగేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిక్కయ్య స్వామి, బుసుల లక్ష్మన్న, దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ చంద్రయాదవ్, కౌలిట్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 368 అర్జీలు

**ప్రజా అర్జీలను నూరు శాతం పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో, శాతం వంద పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జెడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, సీపీవో పీ త్రినాథ్, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 368 అర్జీలు అందాయి. బియ్యం కార్డు మంజూరు, కార్డులలో పేర్ల మార్పులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, మురికికాలువల ఆక్రమణలు తొలగింపు, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్యం వంటి అంశాలపై వచ్చిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపిస్తూ త్వరితగతిన సమగ్ర విచారణ చేసి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతి సోమవారం అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, స్పష్టమైన మరియు సంతృప్తికర పరిష్కార నివేదికలను అర్జీదారులకు అందించాలని ఆదేశించారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసి, సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు.**రెవెన్యూ క్లినిక్‌కు 25 అర్జీలు..!**రెవెన్యూ శాఖ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో మొత్తం 25 అర్జీలు అందాయి. డీఆర్వో తిప్పే నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల ఆన్‌లైన్ నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏ భూములు, సర్వే నంబర్లు వంటి అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు.కార్యక్రమం అనంతరం డీఆర్వో తిప్పే నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించి అర్జీలను గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు, మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**ఎన్.టి.ఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు**



**రాయచోటి మన జనప్రగతి ఏప్రిల్ 20:-**ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్.టి.ఏ) అని రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు నల్లమల రామాంజులు అధ్యక్షతన ఎన్.టి.ఏ 5వ ఆవిర్భావ దినోత్సవం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల జీతాల్లో అనవసర అంశాలను తొలగించాలని చేసిన డిమాండ్‌పై విద్యాశాఖ స్పందించి ఆర్టీఏ టైల్‌ను తొలగించిందని తెలిపారు. యు.ఎస్.సి టైల్ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. మున్సిపల్ ఉపాధ్యాయుల జీపీఎఫ్ అంశంపై కూడా త్వరలో స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ఎన్.టి.ఏ కృషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా అదే దిశగా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రెడ్డి రమేష్, రాష్ట్ర కార్యదర్శి సురేష్, జిల్లా కోశాధికారి కొండూరు మురళీమోహన్ రాజు, నాయకులు శ్రీనివాసులు, కులశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రావు, రామచంద్ర రాజు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 27వినతులు

**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంది కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా మధురా నగర్, రాఘవేంద్ర నగర్ లోని వాకర్స్ వే పై జరుగుతున్న అందికారిక నిర్మాణాలను తొలగించాలని, ఆటో నగర్ లోని అంబేద్కర్ కాలనిలో నూతన కాలువ నిర్మించాలని,



ఎమ్మార్ పల్లి వినాయక స్వామి గుడి వద్ద ఆక్రమణలు తొలగించలని, ఇందిరా మైదానం వద్ద ఇంకా టెంకాయల బండి తొలగించలేదని, న్యూ ఇందిరా నగర్ నందు త్రాగునీరు సరిగా రావడం లేదని, ఎల్.ఆర్. ఎస్ అప్రూవల్ చేయాలని, కోటకొమ్మల వీధిలోని అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, డిఫెన్స్ కాలనిలో హోమ్ స్టే వారు చెత్త వేయడంతో అపరిశుభ్రంగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# నెల్లూరులో పండుగలా చంద్రన్న జన్మదిన వేడుకలు

**మంత్రి నారాయణ ఆదేశాలతో సిటీలో అంబరాన్నంటిన సంబరాలు**

**76 కేజీల కేక్ కటింగ్ తో ముఖ్యమంత్రికి నెల్లూరు నీరాజనం.**

**పేదలకు చీరల పంపిణీ, అన్నదానాలతో సేవాకార్యక్రమాలు చేసిన టీడీపీ నేతలు .**

**బాణాసంచా మోతతో దద్దరిల్లిన నెల్లూరు సిటీ**



**నెల్లూరు మన జనప్రగతి ఏప్రిల్ 20:-**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు పండుగలా జరిగాయి. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో తొలుత నర్తకీ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం 76 కేజీల భారీ కేక్ కట్ చేసి, బాణాసంచాల మోతలు జయహో చంద్రన్న నినాదాల మధ్య సంబరాలు నిర్వహించారు.పేదలకు చీరల పంపిణీ ,అన్నదాన కార్యక్రమాలు చేపట్టి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.అనంతరం ములిముడి బస్టాండ్ వద్ద రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు కపిర రేవతి ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడితే, నేడు చంద్రబాబు గారు ప్రపంచం గర్వపడేలా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఆయన చరిష్మా వల్లే నేడు ఏపీకి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని స్పష్టం చేశారు. బాజాభజంత్రీల మధ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేస్తూ నగరమంతా పండుగ వాతావరణాన్ని నింపారు.మేయర్ సుజాతా అశోక్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ లు మాట్లాడుతూ 76 ఏళ్ల వయసులో కూడా 26 ఏళ్ల యువకుడిలా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగెడుతున్నారని కొనియాడారు. అమరావతి నిర్మాణం తో పాటు ప్రజా సంక్షేమం కోసం తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి శ్రమిస్తున్న మహానేత కింద పనిచేయడం తమకు గర్వకారణమన్నారు.

రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేత రెడ్డి ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, నగర అధ్యక్షు డు మామిడాల మధు, డివిజన్ ఇన్చార్జిలు స్థానిక టిడిపి నాయకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
21 -04-2026


# పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ పై డీఎస్పీ ఆకస్మిక తనిఖీ



**గాలివీడు మన జనప్రగతి ఏప్రిల్ 20:-** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకును సోమవారం డీఎస్పీ ఏడుకొండలు రెడ్డి మరియు పోలీస్ వెల్ఫేర్ ఆర్ ఐ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బంక్‌లో నిల్వల వివరాలు, అమ్మకాల రికార్డులు, బిల్లింగ్ విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. కొలతల్లో పారదర్శకత ఉండాలని, వినియోగదారులకు న్యాయం జరిగేలా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అలాగే భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ, పరిశుభ్రతను కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏ ఆర్ కానిస్టేబుల్ రాంప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవరం-1లో తాగునీటి వృధా..

**- పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.!**



**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 20:-**మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు. పార్వతీపురం రోడ్ నెంబర్-2 చివరన పెన్నా నది నుండి వచ్చే తాగునీటి పైపు పగిలిపోయి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా వేల లీటర్ల నీరు వృధాగా పోతుండగా, అటు ఎండల తీవ్రతతో స్థానికులు చుక్క నీటి కోసం అల్లాడుతున్నారు. ఈ సమస్యపై పత్రికా మీడియా ప్రతినిధులు పలుమార్లు పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా, ఆయన మాటలతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప మరమ్మతులు చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే లీకేజీని అరికట్టి, తమ దాహార్తిని తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# దేవనకొండలో నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**దేవనకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు దేవనకొండ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వాల్మీకి రాష్ట్ర సంస్థ అధ్యక్షురాలు కప్పట్రాల్లా బొజ్జమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని పుట్టినరోజు కేక్ కోసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...స్వర్ణాంధ్ర నిర్మాణానికి కృషి చేస్తున్న నాయకుడు, అమరావతి నిర్మాణ కర్తగా పేరుగాంచిన నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేవనకొండ మండలంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, కార్యకర్తల గుండెల్లో పార్టీకి చిరస్థాయి స్థానం ఉందని పేర్కొన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా పార్టీ అభివృద్ధి కోసం తాను కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండలానికి చెందిన నాయకులు మల్లయ్య, రామారావు, ఉచ్చిరప్ప, రామాంజనేయులు, ఉమేష్, కాకర్ల శాంతికుమార్, బడేశా, లక్ష్మన్న, సూరిన్న, విరంజినేయులు, రంగన్న, షేకన్నా, వెంకటేష్, కారన్న, వెంకటరెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో అట్టహాసంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి ఏప్రిల్ 20:** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సంధర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు కొండారెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. అన్నా క్యాంటిన్ నందు వెయ్యి మందికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి 76వ జన్మదినం సంధర్భంగా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఆవరమంలో 76కేజీల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. స్థానిక శివాలయం సర్కిన్ నందు వైసీపి ప్రభుత్వంలో కాంట్రాక్టర్ కు నిధులు చెల్లించకుండా నిలిచిపోయిన పురపాలక మార్కెట్ నూతన కాంప్లెక్స్ నిర్మాణ పనులను భూమిపూజ చేసి పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి,రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వియస్ ముక్తియార్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి,నల్లబోతుల నాగరాజు,శ్రీనివాస్ ఆచారి,టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,టిడిపిజిల్లా ప్రధాన కార్యదర్శి జబిబుల్లా,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, శివాలయం ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణ,ఆస్తుల రక్షణలో అగ్ని మాపక శాఖ పాత్ర కీలకం: ఆర్ఎఫ్ఒ జోన్ - 2 అధికారి స్వామి




**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 20:-**ప్రాణాలు, ఆస్తులను కాపాడే విషయంలో అగ్నిమాపక శాఖ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని జోన్-2 ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఈ. స్వామి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు మాత్రమే కాకుండా వరదలు, ఇతర విపత్తుల సమయంలో కూడా తమ శాఖ విస్తృత సేవలు అందిస్తోందన్నారు. విధి నిర్వహణలో భాగంగా పలువురు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోతున్నారన్న విషయాన్ని ఆవేదనతో గుర్తుచేశారు. పట్టణీకరణ పెరుగుదలతో ఎత్తైన భవనాల నిర్మాణం అధికమవుతున్న నేపథ్యంలో అగ్నిమాపక నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రజలను కోరారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. అగ్నిమాపక శాఖ సేవలకు 15వ ఆర్థిక సంఘం ప్రశంసలు లభించాయని, ఆర్టీజీఎస్‌లో కూడా తమ సేవలకు ప్రాధాన్యం కల్పించబడిందని తెలిపారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ కె. పద్మరాజు, రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, హేలీకాన్ టైమ్స్ చైర్మన్ ముత్తా నవీన్, ఇంజనీర్ డా. ఎం. వెంకట్, గ్రంధి బాబ్జి, వెంకీ రెసిడెన్సీ అధినేత చిట్టూరి ఎస్. మూర్తి, జీఆర్‌టీ గ్రాండ్ మేనేజర్ కిరణ్, సామా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వారికి సత్కారం చేసి స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి వి. సుబ్బారావు, సహాయ అధికారి బి. యేసుబాబు, పర్యవేక్షకుడు వి. వినయ్, ఫైర్ ఆఫీసర్లు రాముడు, రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చందనోత్సవ పూజలు

**• అక్షయ తృతీయ సందర్భంగా**

**రమా సహిత సత్యదేవ మందిరంలో వైభవంగా నిర్వహణ**



**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** అక్షయ తృతీయ సందర్భంగా స్థానిక గోదారిగుంట జర్నలిస్ట్ కాలనీలోని రమా సహిత సత్యదేవ మందిరంలో సోమవారం చందనోత్సవ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. వేద పండితుడు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రాతఃకాలంలో స్వామివార్లకు నిర్మాల్యాభిషేకం నిర్వహించిన అనంతరం, తొలి సారిగా శ్రీ భూ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు చందనోత్సవ పూజలు చేశారు. అనంతరం శ్రీ రమా సహిత సత్యదేవ, శ్రీ దాసాంజనేయ, శ్రీ ఉమా సాంబశివ స్వామివార్లకు చందన లేపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్వేష్ మాట్లాడుతూ వైశాఖ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఉత్తరాది మఠాధిపతి శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో భక్తుల సహకారంతో చందనోత్సవ పూజలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి తీవ్రత నుండి ప్రజలందరూ భగవంతుని కృపతో రక్షింపబడాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు స్వామివార్లకు చందన అలంకారం దర్శనానికి ఉంచనున్నట్లు, గురువారం నుండి భక్తులకు ప్రసాదంగా చందనం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాతగిరి రఘోత్తమాచార్య గురువుల శ్లోకాలను పారాయణం చేయగా, శ్రీరమామణి మరియు మౌనిక దాసరి కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి తుంగమణి, డాక్టర్ పరసురామ్, రేగడిమిల్లి కృష్ణమూర్తి, కళ్యాణి, పన్యాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు..భక్తులతో కళకళలాడిన గ్రామాలు



**బొమ్మనహల్ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** బొమ్మనహల్ మండలంలోని వివిధ గ్రామాల్లో పెద్ద ఎత్తున భక్తులు కలసి బసవ జయంతి వేడుకలు భక్తి,శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం,ఆకు పూజ,మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించి భక్తులు సేవలందుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రసంగకర్తలు బసవన్న బోధనలు సామాజిక సమానత్వానికి మార్గదర్శకమని, కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రాముఖ్యత కలిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పెద్దలు,నాయకులు వీరశైవ సమాజ సభ్యులు,మహిళలు, యువకులు,భక్తులు,పాల్గొన్నారు.

# నూతన కోర్టు భవన సముదాయాల ప్రారంభం

**• జస్టిస్ కె.శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం**


**• సర్వ మత ప్రార్థనల మధ్య న్యాయ వ్యవస్థ అభివృద్ధి కోరుతూ ఆశీర్వచనాలు**

**• ముఖ్య అతిథులుగా జస్టిస్ బాలాజీ మేడమల్లి,జిల్లా న్యాయమూర్తి, కలెక్టర్ హాజరు**




**ప్రొద్దుటూరు మన జనప్రగతి ఏప్రిల్ 20:-**కడప జిల్లా ప్రొద్దుటూరులో నూతనంగా నిర్మించిన 8వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు, అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కోర్టు భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జస్టిస్ బాలాజీ మేడమల్లి ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, ఫాస్టర్లు, మౌల్వీలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి న్యాయ వ్యవస్థ సుభిక్షంగా నడవాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కడప ప్రధాన జిల్లా న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి మారుతి ప్రసాద్, పలువురు న్యాయమూర్తులు,న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.ద

# ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే వనమాడి




**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 20:-**సేవా గుణం కలిగిన వైద్యులు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా గాంధీ నగర్ లో ఉన్న శ్రీసాయి రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కొండమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వనమాడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ డాక్టర్ సత్యనారాయణ చాలాకాలంగా ప్రతీ ఏడాది ఏదో ఒక విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమే కాకుండా ఉపకరణాలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. జనావళి వృద్ధాశ్రమంకు చెందిన సుమారు 50 మంది వృద్ధులు హాజరుకాగా వారిలో అధికంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని గుర్తించి పరీక్షలు చేసి మందులు అందించినట్లు కొండమూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టీడీపీ నాయకులు రమేష్, మోహన్ వర్మ, సిబ్బంది డాక్టర్ లక్ష్మణ్, మురళి, ప్రసాద్, భాస్కర్, నితిన్, రాజేష్, దుగ్గన బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# శివాలయంలో ఘనంగా రాట ముహూర్త మహోత్సవం



**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 20:-**స్థానిక రామారావు పేటలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈనెల 27న శివపార్వతుల కళ్యాణ సందర్భంగా సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో రాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ధరణి కన్స్ట్రక్షన్స్ టీవీ రమణారావు ఆలయ సేవార్థం శివపార్వతుల కళ్యాణ సందర్భంగా భక్తులకు స్వామివారి విశేష ప్రసాదాన్ని అందజేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ లక్కోజు లావణ్య చెప్పారు. టీవీ రమణ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం స్వామివారి కల్యాణ సందర్భంగా విశేష చత్రాలను (గొడుగులు) ప్రత్యేకంగా తెప్పిస్తున్నామని చెప్పారు. ఈ విశేష పుణ్య కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతుల చేతుల మీదుగా స్వామివారికి సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రమణ రావు చెప్పారు. కళ్యాణం సందర్భంగా ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. పసుపు కుంకుమ గాజులు కూడా సమర్పిస్తున్నట్లు వివరించారు. కళ్యాణ అనంతరం ముత్యాల తలంబ్రాలు, గాజులు, పసుపు కుంకుమలను వచ్చిన భక్తులందరికీ ప్రసాదంగా అందజేయ పడుతుందని రమణ రావు వివరించారు. కార్యక్రమలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా కోరారు. గత సంవత్సరం స్వామివారి కల్యాణ సందర్భంగా ప్రత్యేక ఉయ్యాలను తయారు చేసి ఎంపీ సానా సతీష్ బాబు చేతుల మీదుగా ఆలయానికి సమర్పించినట్లు రమణ రావు చెప్పారు. తొలుత ఆలయ ధర్మకర్తల మండల సభ్యుల చేత శాస్త్రోక్తంగా రాట పూజా కార్యక్రమాన్ని మాగంటి కామేష్ నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి బాదం శ్రీనివాస రామచంద్ర రావు, ధర్మకర్తల మండలి సభ్యులు కొండపల్లి దేవి, గునుపూడి శైలజ, కాలేపు నాగేశ్వరరావు ,కొండపల్లి ఉమాశంకర్, సామంతుల నాగేంద్ర ప్రసాద్, చిప్పాడ సునీత, సాపిరెడ్డి భాస్కరరావు, అరిపిరాల శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మాగంటి నాగ భోగేశ్వర రావుతోపాటు భక్తులు పాల్గొన్నారు.


# మండలంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**• టిడిపి నాయకుల సంబరాలు కేక్ కటింగ్.!**



**సిద్ధవటం మన జనప్రగతి ఏప్రిల్ 20:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సిద్ధవటం మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. సిద్ధవటం మండల పార్టీ కార్యాలయంతో పాటు వివిధ గ్రామాల్లో నాయకులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత కీలకం కావాలని కోరుకుంటూ స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి విజనరీ లీడర్ అయిన చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఎంతో అవసరమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

## చెన్నూరు పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి



**చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 20:**–చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ జె. ప్రవీణ్ కుమార్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న విలేజ్ క్లినిక్‌లో పీహెచ్సీ నిర్వహణ జరుగుతున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఆయన ఓపీ రిజిస్టర్‌తో పాటు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు మరియు ఇతర వైద్య సిబ్బంది డ్యూటీ రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెచ్‌పీవీ టీకా కార్యక్రమంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఇస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వివరాలను అక్కడి వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 100 మంది బాలికలకు టీకా ఇవ్వగా, మరో 100 మందికి ఇవ్వాల్సి ఉందని వైద్యాధికారి వివరించారు.టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేసి లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని డాక్టర్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## ఉరవకొండలో వైభవంగా బసవ జయంతి వేడుకలు



**ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:**–ఉరవకొండ పట్టణంలోని గాంధీబజార్‌లో ఉన్న శ్రీ పేట బసవేశ్వర ఆలయంలో విశ్వగురు శ్రీ బసవేశ్వరుని 893వ జయంతి మహోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గవిమఠ సంస్థాన ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి ముఖ్య అతిథిగా హాజరుకాగా, తహశీల్దార్ శ్రీ బోగన్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో రుద్రాభిషేకం, ఆకు పూజ, మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు స్వామివారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం నిర్వహించిన సభలో శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి ప్రసంగిస్తూ బసవన్న ఆశయాలను స్మరించారు. సమాజంలో ఉన్న మూఢాచారాలను తొలగించేందుకు బసవన్న తన వచనాలను ఆయుధాలుగా ఉపయోగించారని తెలిపారు. "దయలేని ధర్మం ఎందుకు? సకల జీవుల పట్ల దయ కలిగి ఉండటమే ధర్మానికి మూలం" అనే బసవన్న సందేశం నేటికీ సార్థకమని పేర్కొన్నారు.కుల, మత, లింగ వివక్షతలను నిర్మూలిస్తూ ప్రతి ఒక్కరికీ శివపూజ చేసే అవకాశం కల్పించేందుకు 'ఇష్టలింగ' భావనను ప్రవేశపెట్టారని వివరించారు. అణచివేతకు గురైన వర్గాలకు వేదికగా 'అనుభవ మంటపం'ను ఏర్పాటు చేసి ప్రజాస్వామ్యానికి బాటలు వేసారని చెప్పారు. అలాగే 'కాయక్వ కైలాస' అనే నినాదంతో కష్టపడే తత్వాన్ని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజానికి చెందిన పాటిల్ నాగన్న గౌడ్, నిరంజన గౌడు పాటిల్, ఆర్డీటీ మల్లికార్జున, దేశాయి గంగాధర్, బొజ్జప్ప, సత్యనారాయణ, వీరేష్, బేకరీ రుద్రన్న, బసవరాజ్, మల్లికార్జున పాటిల్, రామ్మోహన్, మిట్ట రవి ప్రకాష్ గౌడ్, విజయ్ కుమార్, నాగరాజు, సుధాకర్ రెడ్డి, కార్తీక్ మఠం, మంజు, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె ఆసుపత్రి కమిటీ సభ్యుడుగా మల్లంగి పాపిరెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 20:**– వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కమిటి సభ్యుడిగా మల్లంగి పాపిరెడ్డిని కూటమి ప్రభుత్వం నియమించింది. వేంపల్లె మండలం అయ్యవారిపల్లెకు చెందిన మల్లంగి పాపిరెడ్డి 1992 నుంచి ఇప్పటి వరకు టీడీపీ పార్టీ కోసం కార్యకర్తగా ఉండి పని చేస్తున్నాడు. అయ్యవారిపల్లెలో గ్రామం మొత్తం వైసీపీ పార్టీకి అనుకూలంగా ఉన్నప్పటికి వారికి లొంగి పోకుండా నిజాయితీతో మల్లంగి పాపిరెడ్డి మాత్రం టిడిపి పార్టీని నమ్ముకొని పని చేయడం జరిగింది. ప్రతి ఎన్నికల్లో ఒక్కడే టిడిపి పార్టీ వైపు ఏజెంట్ గా నిలబడి పోరాటం చేశారు. గత ఎన్నికల్లో కూడ టిడిపి వైపు ఏజెంట్ గా నిలబడి ఎన్నికలు సజావుగా జరిపించాడు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసిన పాపిరెడ్డిని గుర్తించి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడిగా నియమించడం జరిగింది. టిడిపి ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమని ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు పాపిరెడ్డి తెలిపారు. . ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడిగా పాపిరెడ్డి ఎన్నిక కావడం పట్ల సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ఘనంగా శాలువతో సత్కరించారు. అలాగే టిడిపి నేతలు కూడ పాపిరెడ్డిని సత్కరించారు.

## వేంపల్లె విద్యార్థి నెల్లూరులో రోడ్డు ప్రమాదం మృతి

### చింతలమడుగుపల్లెలో విషాదఛాయలు



**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 20:**– వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామానికి చెందిన నల్లమేకల రాకేష్ (20) అనే విద్యార్థి సోమవారం తెల్లవారుజామున నెల్లూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో చింతలమడుగుపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. చింతలమడుగుపల్లెకు చెందిన రైతు నల్లమేకల రామాంజనేయులు కుమారుడు నల్లమేకల రాకేష్ నెల్లూరు పట్టణంలోని జగన్ మెడికల్ కళాశాలలో పార్మా- డి కోర్సును విద్యాభ్యాసం చేస్తున్నాడు. కళాశాలకు వెళ్లేందుకు వేంపల్లె నుండి కడపకు వెళ్లి ఆదివారం రాత్రి నెల్లూరుకు రైలులో బయలు దేరడం జరిగింది. రైలులో నెల్లూరులో దిగిన విద్యార్థి నల్లమేకల రాకేష్ తన స్నేహితుడితో కలిసి స్కూటిలో వెళ్లుతుండగా ట్రాక్టర్ స్కూటిని ఢీ కొట్టడంతో బైకులో ఉన్న రాకేష్ కు బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో బంధువులు, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తల్లిదండ్రులతో ఇంటి వద్ద సంతోషంగా గడిపి కళాశాలకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన విద్యార్థి రాకేష్ తిరిగి రాని లోకానికి వెళ్లడంతో చింతల మడుగు పల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. రైతు పని చేసుకొంటూ పిల్లలను చదివించుకొంటున్న కుటుంబంలో ఒక్కసారిగా పిడుగు పడే వార్త రావడంతో కుటుంబం అంతా శోక సముద్రంలో మునిగి పోయింది.


## రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చేనేత నాయకులు

● చేనేత సమస్యలపై వినతి పత్రం అందచేత..



**సిద్దవటం మన జనప్రగతి ఏప్రిల్ 20:**–సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన పలువురు టిడిపి మరియు చేనేత నాయకులు సోమవారం కడప శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఇటీవల టిడిపి జోనల్ కో- ఆర్డినేటర్ గా శ్రీనివాసులు రెడ్డి పదవిని పొందిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు విషయంలో చేనేత గుర్తింపు కార్డు కలిగి చేనేత అనుబంధ పనులు చేసుకునే కార్మికుల కుటుంబాలకు కూడా ఉచిత కరెంటు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందచేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చేనేత కార్మికుల సమస్యలు పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పుత్తా బాబు, మామిళ్ళ శ్రీహరి, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగ కార్యదర్శి అవ్వారు రవిశంకర్, సొసైటీ చైర్మన్ జింకా శ్రీనివాసులు, వార్డు మెంబరు ఉక్కడాల శివ, బిట్టా రాజేంద్ర, మామిళ్ళ మురళి, పోలిచెర్ల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బసవన్న ఆశయాలే సమాజానికి మార్గదర్శకం: ఉక్కీసుల గోపాల్, సీనియర్ ఎలక్ట్రీషియన్



**ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:**–ప్రపంచవ్యాప్తంగా అహింస, సమానత్వం, శ్రమ గౌరవాన్ని చాటిచెప్పిన విశ్వగురు బసవేశ్వరుని 893వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉక్కీసుల గోపాల్ బసవన్న ఆశయాలను స్మరించారు.12వ శతాబ్దంలోనే సమాజంలోని అసమానతలను తొలగించేందుకు బసవన్న చేసిన కృషి అపారమని తెలిపారు. "దయలేని ధర్మం ఏముంటుంది? సకల జీవుల పట్ల దయే ధర్మానికి మూలం" అనే ఆయన బోధనలు నేటికీ ప్రాసంగికమని చెప్పారు. అన్ని వర్గాల వారికి 'ఇష్టలింగ' ప్రదానం చేసి ఆధ్యాత్మిక సమానత్వాన్ని తీసుకువచ్చిన ఘనత బసవన్నదేనన్నారు.'కాయకవే కైలాస' సూత్రం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని, కష్టపడి పనిచేయడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని గోపాల్ వివరించారు. అలాగే 'అనుభవ మంటపం' ద్వారా మహిళలకు వేదిక కల్పించడం గొప్ప సంస్కరణగా పేర్కొన్నారు.బసవన్న చూపిన సత్యం, ధర్మం, అహింస మార్గాల్లో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని గోపాల్ తెలిపారు.

## రుద్రభారతిపేట,శాటిలైట్ సిటీకి స్మశాన వాటిక లేక ప్రజల ఇబ్బందులు



**చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 20:**– చెన్నూరు మండలం పరిధిలోని కడప కార్పొరేషన్ సమీపంలోని చిన్న మాసుపల్లి వార్డు కార్పొరేటర్ పరిధిలో ఉన్న రుద్రభారతిపేట, శాటిలైట్ సిటీ కాలనీల్లో స్మశాన వాటిక లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు కాలనీల్లో ఎవరైనా మరణిస్తే, మృతదేహాలను దూరంగా ఉన్న చెన్నూరువల్లూరు మండలాల్లోని స్మశాన వాటికలకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది.గతంలో ఈ కాలనీలకు సుమారు ఆరు ఎకరాల భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించినప్పటికీ, ఆ స్థలాన్ని అప్పటి రెవెన్యూ అధికారులు ఇళ్ల స్థలాలుగా మార్చి కేటాయించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రుద్రభారతిపేటలో సుమారు 200 గృహాలు, శాటిలైట్ సిటీలో 300 గృహాలు ఉండగా, మొత్తం మూడు వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. అయినప్పటికీ స్మశాన వాటిక లేకపోవడం ప్రజలకు ఇబ్బందిగా మారింది.ఈ సమస్యపై గతంలో పలుమార్లు జిల్లా, మండల అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం కాలేదని నివాసులు తెలిపారు. సోమవారం చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో రుద్రభారతిపేట నివాసి, జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు డి. వెంకటేష్ మాదిగ, గ్రామ పెద్దలు చంద్ర, ఏసన్న తదితరులు తహసీల్దార్ విజయ కుమారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సమస్యను పరిశీలించి, శాటిలైట్ సిటీ హౌసింగ్ అధికారులతో చర్చించి స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 20:**–ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలన్నారు. ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ పెండింగ్ లో ఉండకూడదన్నారు. అధికారుల లాగిన్ లోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. 1100 కాల్ సెంటర్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారని, ఫీడ్ బ్యాక్ ద్వారా సంతృప్తి వ్యక్తపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో దివ్యాంగులకు న్యాయం చేయండి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి ఏప్రిల్ 20:**– ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అష్ఫల్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయము నందు దివ్యాంగుల సదరం రివెరిఫికేషన్ జరిగిన తప్పులను అవకతవకలను సవరించాలని "డి ఆర్ ఓ కి, డి సీ హెచ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పూర్తిగా రెండు కాళ్లు పోలియో బాధితులకు సదరంలో డాక్టర్లు ఇష్టం వచ్చినట్లు పర్సంటేజ్ తగ్గించడం, మగవారి సదరం సర్టిఫికెట్లు లో అమ్మాయి ఫోటోలు,వయస్సు,వార్డు నెంబరు, చిరునామా మాట వివరాలన్నీ తప్పుగా నమోదు చేసి సర్టిఫికెట్లు జారీ చేశారని. ఈ సదరం సర్టిఫికెట్ లో జరిగిన తప్పులను సవరించడానికి ఆప్షన్ లేదు అనడం చాలా దారుణమని, వయసు పెరిగే కొద్దీ శారీరక దివ్యాంగులలో చలనత్వం తక్కువగా ఉంటుంది. పోలియో బాధితులకు వైకల్యం ఒకసారి వస్తే శాశ్వతంగా ఉంటుంది. శారీరక దివ్యాంగులు పూర్తిగా నడవలేని,ఎవరో ఒక వ్యక్తి సహాయం లేనిదే బాత్రూం గాని, బయటికి రావాలంటే గాని , క్లిష్టమైన పరిస్థితి వారిది. అలాంటి శారీరక దివ్యాంగులకు తీవ్ర అన్యాయం చేయడం దారుణమని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేయాలని కోరడం జరిగిందని, పోలియో బారిన పడిన దివ్యాంగులకు వైకల్య శాతాన్ని తగ్గించి సదరం సర్టిఫికెట్లు జారీ చేయడం , సదరం సర్టిఫికెట్లలో జరిగిన తప్పులను సవరించ డానికి అవకాశం కల్పించమని, అవసరమైతే రీ వెరిఫికేషన్ చేసి పోలియో దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారాన్నారు.

## చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

### - కడపలో ఘనంగా వేడుకలు



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 20:**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కడప నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 13వ డివిజన్ పార్టీ కార్యాలయంలో స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహి ంచి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముని కుమార్, చక్రి, సూర్య, శివ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## చిట్వేలిలో వైభవంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**చిట్వేలి మన జనప్రగతి ఏప్రిల్ 20:**–చిట్వేలి పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిట్వేలి ఎన్టీఆర్ నగర్ వద్ద గల ఎన్టీఆర్ కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేక్ కత్తిరించి పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి విశ్వనాథ నాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్ణాయిషుతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కట్టా గుండయ్య నాయుడు, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, మించల బాలకృష్ణ, చంద్రమౌళి, వెంకటేష్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ కమిటీల నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో ఘనంగా బసవ జయంతి వేడుకలు

● చందన అలంకారంలో దర్శనమిచ్చిన భద్రకాళి సమేత వీరభద్రుడు



**రాయచోటి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర ఆలయంలో సోమవారం బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలాగే అక్షయ తృతీయ సందర్భంగా భద్రకాళి అమ్మవారు వీరభద్ర స్వామి మూలవిరాట్ లు చందన అలంకారంలో దర్శనమిచ్చారు.రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ బసవేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం శ్రీ వీరభద్ర స్వామికి,శ్రీ భద్రకాళి అమ్మవారికి చందనంతో అలంకారము చేసి భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేసినట్టు ఆలయ చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్,పాలకమండలి సభ్యులు,ఆలయ కార్యనిర్వహణాధికారి డివి రమణా రెడ్డి తెలియజేశారు.

## తైక్వాండోను మార్షల్ ఆర్ట్‌ను ప్రోత్సహించాలి

● ఉత్కంఠభరితంగా ముగిసిన తైక్వాండో ప్రీమియర్ లీగ్ సీజన్ 2



**హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** తైక్వాండో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పురుషుల విభాగం మొదటి లెగ్ పోటీలు హైదరాబాద్‌లోని ఓ హోటల్ లో ఘనంగా నిర్వహించారు . దేశంలోని అత్యుత్తమ తైక్వాండో క్రీడాకారులు తమ అద్భుతమైన ప్రతిభతో, క్రమశిక్షణతో పోరాట పటిమతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. పోటీలలో జాతీయ, రాష్ట్ర స్థాయి అగ్రశ్రేణి క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అవార్డుల ప్రధా నోత్సవ సభలో ముఖ్య అతిథులుగా రాజేష్ అగర్వాల్ , సందీప్ జైన్ పాల్గొని లెగ్ 1 విజేతలకు బహుమతులను అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రతి జట్టు తమదైన వ్యూహాలతో పోరాడి, భారతదేశంలో తైక్వాండో క్రీడకు ఈ లీగ్ ఒక గొప్ప వేదిక అని నిరూపించాయని పేర్కొన్నారు. తైక్వాండో ప్రీమియర్ లీగ్ ఫౌండర్ డైరెక్టర్ గణేష్ దువ్వూరి మాట్లాడుతూ... గ్రామీణ స్థాయి నుంచి తైక్వాండోను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని, క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై అవకాశాలు కల్పించేందుకు లీగ్ కృషి చేస్తుందన్నారు. భారతదేశంలో మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి యువ క్రీడాకారులను ప్రోత్సహించడంలోతైక్వాండో ప్రీమియర్ లీగ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ అధికారిక పర్యటనకు మంత్రి నారాయణ

### మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం ఫోరం..

### సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ.

**అమరావతి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు సింగపూర్ చేరుకున్నారు. సింగపూర్ విమానాశ్రయంలో మంత్రి నారాయణకు సింగపూర్ తెలుగుదేశం ఫోరమ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి ని సాదరంగా ఆహ్వానించారు.అనంతరం సింగపూర్ తెలుగుదేశం ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫోరమ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు రాష్ట్రాభివృద్ధిపై చూపుతున్న ఆసక్తి, అనుబంధం ప్రశంసనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఏకతాటిపై నిలిచి రాష్ట్ర పురోగతికి తోడ్పడటం ఆనందదాయకమని తెలిపారు.రేపటి నుంచి సింగపూర్ ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొననున్నారు.

## కాకినాడలో సీఎం చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా

● ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

● కార్యకర్తలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు..పిలుపు పునరుద్ఘాటన




**కాకినాడ మన జనప్రగతి ఏప్రిల్ 20:-**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు కాకినాడలో ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఆయన ఆదేశాల మేరకు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ..ప్రతి కార్యకర్త ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాలని ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపును పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ మాట్లాడుతూ, ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం పేద మహిళలకు 50 చీరలు పంపిణీ చేశారు.రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి దూరదృష్టితో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, వివై దాసు, ఏటుకూరి నాగమణి, లీలా ప్రశాంతి మాట్లాడుతూ, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ వంటి కీలక కార్యక్రమాలు పురోగమిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ప్రేరణ చంద్రబాబు రాజకీయ ప్రస్థానం

● అమరావతిలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సంజీవ రాయుడు

● జన్మదిన శుభాకాంక్షలతో పాటు బీసీల సమస్యలపై వినతిపత్రం సమర్పణ



**అమరావతి మన జనప్రగతి ఏప్రిల్ 20:-**జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని బీసీల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంజీవ రాయుడు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకుడిగా, సంస్కరణల కర్తగా, కోట్లాది మందికి ప్రేరణగా నిలిచిన మహానుభావుడిగా కొనియాడారు.ఆయనకు మంచి ఆరోగ్యం,దీర్ఘాయుష్షు, నిరంతర విజయాలు కలగాలని ఆకాంక్షించారు.అలాగే ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ,1975-1980 మధ్యకాలం దేశ రాజకీయాల్లో క్లిష్ట దశగా పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు ధైర్యంగా రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. 1978లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలవడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని అన్నారు.1980లో తక్కువ కాలంలోనే మంత్రి పదవి చేపట్టడం ఆయన ప్రతిభను చాటిందని పేర్కొన్నారు. కుటుంబ రాజకీయ నేపథ్యం లేకుండా విద్యార్థి దశ నుంచే ఎదిగి ఎమ్మెల్యేగా, అనంతరం మంత్రిగా ఎదగడం విశేషమని చెప్పారు.చంద్రబాబు రాజకీయ ప్రస్థానం యువతకు ప్రేరణగా నిలుస్తుందని, కష్టకాలంలో అవకాశాలను సృష్టించుకోవడం రాజకీయ విజయానికి కీలకమని వివరించారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వెనుకడుగు వేయకుండా ముందుకు సాగటం వంటి విలువలను ఆయన ప్రయాణం తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైవీయూ పూర్వ విద్యార్థులు ప్రగతికి తోడ్పాటు అవసరం

ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 20:-**యోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయ అభివృద్ధికి చేయూతనందించాలని ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పిలుపునిచ్చారు. జంతు శాస్త్ర శాఖ పూర్వ విద్యార్థులు రూ.13 వేల చెక్కును ఆ శాఖ విభాగాధిపతి అను ప్రసన్న ద్వారా ఆలుమ్ని అసోసియేషన్‌కు ఉపకులపతి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి తన ఛాంబర్‌లో ఆలుమ్ని అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు.విశ్వవిద్యాలయం స్థాపించి 20 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రారంభం నుంచి ఇప్పటివరకు పూర్వ విద్యార్థుల సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రగతికి ముందుకు రావాలని కోరారు.విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపుకు సిద్ధమవుతున్నందున పూర్వ విద్యార్థుల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. దేశ విదేశాల్లో ఉన్న వైవీయూ పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థుల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.ఆలుమ్ని అసోసియేషన్ కార్యక్రమాలను అధ్యక్షుడు తుమ్మలూరు సురేష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.సురేష్ యాదవ్, ఎం.శశికుమార్ నాయక్, ఎన్.మానస, జంతు శాస్త్ర శాఖ అధ్యాపకుడు పి.మరియ దాస్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 115 ఫిర్యాదులు: ఎస్పీ విక్రాంత్ పాటిల్.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 20:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎస్పీ విక్రాంత్ ఆదేశించారు. కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 115 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, రామక్రిష్ణ, రామయ్య నాయుడు పాల్గొన్నారు.

## మే 6న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం

● బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల




**ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిలం క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 2 నుంచి 9 వరకు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను సోమవారం విడుదల చేశారు.ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవ, మహాభిషేకం, విశేష అలంకరణ, బలిహరణ, మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరుగుతాయి.వాహన సేవలలో భాగంగా మే 2, 3 తేదీల్లో హంస, హనుమంత వాహనాలపై స్వామివారు దర్శనమిస్తారు. మే 4న సాయంత్రం గరుడ వాహన సేవ, రాత్రి దివ్య కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. మే 5న సూర్యప్రభ, ఐరావత వాహన సేవలు ఉంటాయి. మే 6న ఉదయం మడుగుతేరు ఉత్సవం, సాయంత్రం 4 గంటలకు ధూళోత్సవం, అదే రోజు రథోత్సవం ప్రధాన ఆకర్షణగా నిర్వహించనున్నారు. మే 7, 8 తేదీల్లో అశ్వ వాహన సేవతో పాటు ధ్వజ అవరోహణం, శయనోత్సవంతో వేడుకలు ముగియనున్నాయి.మే 9న ఉత్సవ విగ్రహాలు తిరిగి అమిద్యాలకు చేరుకోవడంతో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయని ఆలయ వర్గాలు తెలిపాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సాకే రమేష్ బాబు, కమిటీ చైర్మన్ రేగటి నాగరాజు, పూజారులు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కృష్మా ప్రధాన కార్యదర్శిగా సిఎస్ రామాంజనేయరెడ్డి




**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 20:-**కృష్మా ( కడప రికగ్నైజ్డ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం ప్రధాన కార్యదర్శిగా వేంపల్లెలోని స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సిఎస్ రామాంజనేయరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప నగరంలోని ఎస్ వి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యవర్గ సర్వసభ్య సమావేశంలో రామాంజనేయరెడ్డిని కృష్మా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కృష్మా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిఎస్ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి యాజమాన్యాలన్నీ ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఆర్టీఈ చట్ట ప్రకారం ఉచిత విద్యనందిస్తున్న పాఠశాలలకు ప్రభుత్వం గత నాలుగేళ్లలో ఒక ఏడాదికి మాత్రమే ఫీజు బకాయిలు చెల్లించిందని దీనివల్ల యాజమాన్యాలు లక్షల రూపాయల ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యామంత్రిని, కమిషనర్ ను కలిసి తెలియజేసినఆశించిన ఫలితం లేదని, బకాయిల సాధన కోసం ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గ ఎన్నికలలో జిల్లాలో వేంపల్లెకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. అలాగే నూతన కార్యవర్గంలో కార్యదర్శిగా శ్లోకా స్కూల్ కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డిని, వైస్ ప్రెసిడెంట్ గా నారాయణ పాఠశాల కరస్పాండెంట్ కొట్టె నారాయణ రెడ్డిని, కార్యదర్శిగా సతీష్ రెడ్డి సంసిద్ పాఠశాల కరస్పాండెంట్ రోహన్ నాగిరెడ్డిని, శ్రీనివాస హైస్కూల్ కరస్పాండెంట్ పి కేశవులు ను రాష్ట్ర కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. వేంపల్లెకు సముచిత స్థానం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షుడు లెక్కల జోగిరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కె.వి.పల్లిలో చంద్రబాబు జన్మదిన ఘనంగా వేడుకలు



**కె.వి.పల్లి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షురాలు గీతాంజలి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, నాయకుడి దీర్ఘాయుష్షు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ గాలి సుధాకర్ నాయుడు, శివారెడ్డి, ఎంజీవి రమణ, మండల ఉపాధ్యక్షులు ద్వారకనాథ నాయుడు, ధనుంజయులు, యూత్ అండ్ యూనిటీ ఇన్‌చార్జ్ వెంకటరత్నం, రెడ్డి భాష నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో చంద్రబాబు నాయకత్వం ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో కార్యకర్తలు పరస్పరం మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
21 -04-2026

# వైవియూవిసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్వీయ జనగణన నమోదు

● ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుని ఆదర్శంగా నిలవాలని పిలుపు



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 20:-** జనగణన కార్యక్రమంలో భాగంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సోమవారం తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్‌లో జనగణన మాస్టర్ ట్రైనర్స్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు, డాక్టర్ తుమ్మలూరు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ..విశ్వవిద్యాలయంలోని బోధన, బోధనేతర సిబ్బంది తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జనగణన మాస్టర్ ట్రైనర్స్ మరియు అన్ని శాఖల విభాగాధిపతులు సహకరిస్తారని తెలిపారు. జనగణనపై అవగాహన పెంచేందుకు అన్నమాచార్య సెనెట్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. శనివారం లోపు నమోదు ప్రక్రియను పూర్తి చేసి విశ్వవిద్యాలయాన్ని ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. సమగ్ర జనగణనకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. అలాగే, విశ్వవిద్యాలయం పరిసర గ్రామాల్లో జనగణన ప్రాముఖ్యతపై విద్యార్థుల ద్వారా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ మరియు అన్ని శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలు - ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

● వేంపల్లెలో పోలీసుల దాడి ● 1100 గ్రాముల గంజాయి స్వాధీనం

● జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చర్యలు



**వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 20:-** వేంపల్లెలో గంజాయి సేవించడంతో పాటు విక్రయాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ నర్సింహులు తెలిపారు. సోమవారం వేంపల్లె పోలీసు స్టేషన్ లో సిఐ నర్సింహులు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పర్యవేక్షణలో వచ్చిన సమాచారం మేరకు తాను ఎస్ఐలు తిరుపాల్ నాయక్,తాయార్ హుస్సేన్ లు కలిసి పులివెందుల - రాయచోటి బైపాస్ రోడ్డులోని గవి మల్లేశ్వర స్వామి ఆలయంకు వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద వేంపల్లెలోని శ్రీరాం నగర్ కు చెందిన నల్లబల్ల మల్లికార్జున,యల్లంకూరు వెంకటేష్ లు ఇద్దరు కలిసి గంజాయి సేవించడంతో పాటు విక్రయాలు చేస్తుండడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న 1100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ నర్సింహులు చెప్పారు. ఈమేరకు ఇద్దరిపై అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# 22-ఎ భూ సమస్యలకు చెక్..రైతులకు,ప్రజలకు ఊరట.!

● ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలకు పరిష్కారం - పత్రాల పంపిణీ ● రైతులకు, ప్రజలకు పారదర్శక సేవలే లక్ష్యం: జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**మదనపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** అన్నమయ్య జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 22-ఏ భూ సమస్యలను జిల్లా యంత్రాంగం వేగంగా పరిష్కరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక చర్యలతో మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను క్లియర్ చేసి, సంబంధిత రైతులు, ప్రజలకు ప్రొసీడింగ్స్ పత్రాలు మంజూరు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 22-ఏ సమస్యలు పరిష్కరించిన పది మంది రైతులకు జాయింట్ కలెక్టర్ స్వయంగా పత్రాలు అందజేశారు. సర్వే నంబర్ సవరణలు, కొత్త నంబర్ల చేర్పులు, అడంగల్ వివరాల సరిదిద్దడం వంటి సమస్యలతో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న వారికి ఈ చర్యలతో ఊరట లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత రికార్డులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించామని చెప్పారు. మూడు నుంచి ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కారం కల్పిస్తున్నామని వెల్లడించారు. భూమి రికార్డులు సరిగా ఉండటం రైతులకు అత్యంత కీలకమని, పంట రుణాలు, భూమి లావాదేవీలు, ప్రభుత్వ పథకాల లబ్ధికి వెబ్‌ల్యాండ్ రికార్డులు ముఖ్యమని తెలిపారు. రికార్డుల్లో లోపాలను సరిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, రెవెన్యూ అధికారులు బాధ్యతతో పని చేసి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


# పేరూరులో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు తిరుపతి రూరల్ మండలం పేరూరులో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు లక్ష్మీ ప్రసన్నకుమార్ జ్ఞానేశ్వర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి అనిల్ చిన్నిరెడ్డి నాగరాజు శశి యాదవ్ మధు ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకు ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత, పుదిపట్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బడి సుధా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గోపి లు ముఖ్య అతిథులుగా హాజరై కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలో నెంబర్ వన్ స్థానానికి తీసుకెళుతున్నారని చెప్పారు. అలాంటి నాయకుడు చంద్రబాబు ఆయురారోగ్యాలతో సంతోషంగా వంద సంవత్సరాలు గడపాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అన్ని రంగాలలో అభివృద్ధి లో ముందుకు పోతోందని చెప్పారు. ముంతాజ్, సుమతి, రంగనాథ్, ముని, చెంగల్ రాయలు, కోకిల, రాజమ్మ లక్ష్మీపతి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు భంగం లేకుండా జాతర జరుపుకోవాలి

● గ్రామస్తులతో డిఎస్పి కే.ఎన్.మూర్తి సమావేశం

● జాతర రోజుల్లో 30 పోలీస్ యాక్ట్ అమలు,ఉల్లంఘనపై కఠిన చర్యలు



**చిట్వేలి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి సౌహార్ద హృదయంతో చిట్వేలి లో జాతర జరుపుకోవాలని రేణిగుంట ఇంచార్జ్ డిఎస్పి కే.ఎన్. మూర్తి సూచించారు. రైల్వే కోడూరు పట్టణంలోని రైల్వే కోడూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జాతర సందర్భంగా పోతురాజు సమస్యపై చిట్వేలి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ చిట్వేలి, సింగనమల వీధి, బ్రాహ్మణ వీధి, పాత చిట్వేలి మిగిలిన గ్రామస్తులతో కలిసి సౌహార్థ హృదయంతో శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాతర జరుపుకోవాలని సూచించారు. జాతరను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. జాతర జరిగే రోజులలో చిట్వేలి లో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైల్వే కోడూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,చిట్వేలికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలి..ఫేస్ యాప్ రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



**దేవనకొండ మన జనప్రగతి. ఏప్రిల్ 20:-** దేవనకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో పని అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, అధికారులు విఫలమవుతున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. ఉపాధి పనులకు ఆటంకంగా మారిన ఫేస్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధి హామీ పథకంలోని సమస్యలపై చేపట్టిన ఆందోళనలో భాగంగా, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ఉపయోగకరమైందని తెలిపారు. ఇటీవల మార్పుల కారణంగా అనేక గ్రామాల్లో పనులు తగ్గిపోయాయని, కార్మికుల హాజరు కూడా తగ్గిందన్నారు. ఫేస్ యాప్ కారణంగా సిగ్నల్ సమస్యలు తలెత్తి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వేతనాల చెల్లింపులపై స్పష్టత లేదని పేర్కొన్నారు. అందువల్ల పనులు కల్పించి, ఫేస్ యాప్‌ను రద్దు చేసి, వారం లోపే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని, రాజకీయ జోక్యం తగ్గించాలని, రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి ఒక లక్ష, మరణించిన వారికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరేంద్ర నాయుడు, అశోక్, బజారి రాముడు, దొడ్డప్ప, నాగభూషణం, మహేంద్ర, అనిల్, వీరప్ప, లోకయ్య, సుధాకర్, రవీంద్ర, రామాంజనేయులు, పాండురంగడు, నరసప్ప, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది బైక్‌లు పట్టివేత..కిలాడీ దొంగ అరెస్ట్

● జల్సాలకు బానిసై రాయలసీమలో వరుస చోరీలు

● రూ.4.61 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం



**మదనపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 20:-** రాయలసీమ జిల్లాల్లో వరుసగా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న కిలాడీ దొంగను మదనపల్లె టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రూ. 4.61 లక్షల విలువైన 10 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపిన వివరాల ప్రకారం, లక్కిరెడ్డిపల్లెకు చెందిన మల్లికార్జున (40) జల్సాలు, పేకాటకు అలవాటుపడి 2022 నుంచి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో చోరీలకు పాల్పడుతున్నాడు. చౌడేశ్వరి గుడి వద్ద తనిఖీల్లో పట్టుబడిన నిందితుడు దొంగిలించిన బైక్‌లను లక్కిరెడ్డిపల్లె వద్ద దాచిపెట్టి, తర్వాత మదనపల్లెలో నిల్వ చేసి బెంగళూరులో అమ్మాలని యత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టూటౌన్, రూరల్, పుంగనూరు, తిరుపతి ఈస్ట్, కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన వాహనాలుగా గుర్తించారు. కొన్ని బైక్‌ల ఇంజిన్, ఛాసిస్ నంబర్లు చెరిపివేసినట్లు పోలీసులు తెలిపారు. జాగ్రత్తలు పాటించాలి..వాహనాలకు అదనపు తాళాలు వేయాలని, సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశాల్లో పార్క్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై 112కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. పోలీసులకు అభినందనలు..నిందితుడిని పట్టుకున్న సీఐ రఫీ, ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# వీమహిళా వ్యతిరేక పార్టీ కాంగ్రెస్‌ను బీజేపీ తీవ్రంగా విమర్శించింది




**హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా రాణీ రుద్రమ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలకు హక్కులు, సాధికారికత లేకుండా చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఎప్పటికప్పుడు అడ్డుకున్న పార్టీ కూడా కాంగ్రెసే" అని ఆరోపించారు. మహిళల సాధికారికతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అనుకూలం కాలేదని, మహిళల రక్షణ, అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పుల్లారావు యాదవ్ , మీడియా ప్యానల్ లిస్ట్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ పిలుపుతో నెల్లూరులో మిన్నంటిన సేవా కార్యక్రమాలు

రాష్ట్రవ్యాప్త అన్నదానాల కోసం 76 లక్షల విరాళం ఇచ్చిన భువనమ్మ

అన్నా క్యాంటీన్‌ల వద్ద పండుగలా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**నెల్లూరు మన జనప్రగతి ఏప్రిల్ 20:-** నవ్యాంధ్రప్రదేశ్ రూపశిల్పి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడి 76వ జన్మదినం సందర్భంగా నెల్లూరు స్టోన్ హౌస్ పేట ఆర్.ఎస్.ఆర్ స్కూల్ ప్రాంతంలోని అన్నా క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , మేయర్ దేవరకొండ సుజాత అశోక్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు . సామాన్య ప్రజలతో పాటుగా క్యూలైన్‌లో వచ్చి అన్నా క్యాంటీన్ భోజనాన్ని అందరితో కలిసి కూర్చుని భుజించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పేదవాడి ఆకలి తీర్చాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ప్రధాన ఆశయమని, దానికి నిదర్శనమే ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా నారా భువనేశ్వరి 76 లక్షల రూపాయల భారీ విరాళంతో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాలని కొనియాడారు. మంత్రి నారాయణ పిలుపు మేరకు సిటీ లోని అన్ని అన్నా క్యాంటీన్లలో టీడీపీ నేతలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్ ,నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, జిల్లా అధికార ప్రతినిధి బాలాజీ,కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .

# ఉధృతమవుతున్న ఎండలు.. ఓఆర్ఎస్ అవగాహన విస్తరణ



**తొండూరు మన జనప్రగతి ఏప్రిల్ 20:-** మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలను వడదెబ్బ నుంచి రక్షించేందుకు తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఓఆర్ఎస్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైద్యాధికారులు డాక్టర్ సుభాషిణి, డాక్టర్ గవాస్కర్ రెడ్డి, డాక్టర్ నహీదా ఆదేశాల మేరకు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య సూచనలతో గ్రామ స్థాయిలో చైతన్య కార్యక్రమాలు వేగవంతమయ్యాయి. గ్రామాల్లో సి.హెచ్.ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఉపాధి హామీ కూలీలు, వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానం, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పని ప్రదేశాలు, ఇళ్ల వద్ద ప్రత్యక్షంగా వివరాలు తెలియజేస్తూ గ్రామ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ కార్నర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో అవసరం లేకుండా తిరగవద్దని, అత్యవసర పరిస్థితుల్లో తలకు గుడ్డ, టోపీ లేదా గొడుగు ఉపయోగించాలని సూచిస్తున్నారు. మసాలా పదార్థాలు, మద్యం, మాంసాహారం తగ్గించి, మజ్జిగ, సంప్రదాయ పానీయాలు, కర్బూజ, దోస, తాటిముంజలు వంటి నీరు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని ప్రజలకు సూచిస్తున్నారు. వడదెబ్బ కారణంగా ఎటువంటి ప్రాణనష్టం సంభవించకూడదనే లక్ష్యంతో చిన్న చిన్న సమావేశాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నారు.

# అన్నా క్యాంటీన్ వద్ద చంద్రబాబు జన్మదిన వేడుకలు




**తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 20:-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను బైరాగి పట్టెడ అన్న క్యాంటీన్ వద్ద సోమవారం టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి అన్న క్యాంటీన్ కి వచ్చిన పేద ప్రజలకు పంచిపెట్టారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి, శాప్ చైర్మన్ రవి నాయుడు, కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, టిడిపి సీనియర్ నేత జేబీ శ్రీనివాస్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి మైనారిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నసిరుద్దీన్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉరవకొండ పంచాయతీలో అవినీతి ఆరోపణలు..లోకాయుక్త విచారణ ముమ్మరం

- నిధుల దుర్వినియోగంపై డీపీఓ సమగ్ర విచారణ ఆదేశాలు
- పనులు చేయకుండానే బిల్లులు, రథోత్సవం ఖర్చులపై అనుమానాలు
- సంబంధిత అధికారులకు నోటీసులు..10 రోజుల్లో వివరణ ఆదేశం





**అనంతపురం మన జనప్రగతి ఏప్రిల్ 20:-**ఉరవకొండ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగంపై రాష్ట్ర లోకాయుక్త సీరియస్‌గా స్పందించింది. ఈ వ్యవహారంపై రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఫిర్యాదుదారు జిల్లా సహచ కార్యదర్శి మీనుగ మధు బాబు తెలిపారు.ప్రాథమిక విచారణలో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. 2024 జూలై 24న జరిగిన సర్వసభ్య సమావేశ నిర్ణయాల్లో నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకున్నట్లు గుర్తించారు. పనులు చేయకుండానే టీ.సీ.సీ బిల్లుల పేరిట ₹31,800 చెల్లించినట్లు, రికార్డుల్లో ఉన్న ప్రదేశాల్లో పనులు జరగలేదని స్థానికుల విచారణలో తేలింది.శ్రీ కరిబసవస్వామి రథోత్సవం పేరిట ₹4,23,704 ఖర్చుపై కూడా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. వార్డు సభ్యుల అభ్యంతరాలున్నప్పటికీ ముందస్తు అనుమతులు లేకుండానే నిధులు వినియోగించినట్లు గుర్తించారు. అలాగే రాయంపల్లి రోడ్డులో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు కోసం ₹3,41,650 ఖర్చు చేసినప్పటికీ, ఈ పనులకు పంచాయతీ అనుమతులు లేవని వెల్లడైంది.ఇక పంచాయతీకి చెందిన స్థలాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించుకున్నారనే ఆరోపణలపై కూడా లోకాయుక్త నివేదిక కోరింది.డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా సంబంధిత అధికారులకు జిల్లా పంచాయతీ అధికారి నోటీసులు జారీ చేశారు. 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, సరైన సమాధానం రాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటన ప్రస్తుతం జిల్లా రాజకీయాలు, అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
### చంద్రబాబు విజనరీ నాయకత్వంతో
### దేశంలోనే అగ్రగామిగా ఏపీ
### పెనుకొండలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**పెనుకొండ మన జనప్రగతి ఏప్రిల్ 20:-** సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని, తన విజనరీ నాయకత్వంతో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 76 ఏళ్ల నవ యువకుడిలా ఏపీ అభివృద్ధికి ఆయన రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు అంటేనే నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దమన్నారు. సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గ కేంద్రంలో సోమవారం మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కియా పరిశ్రమ ఎదుట 76 కేజీల కేక్ ను కట్ చేశారు. అంతకుముందు పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట 76 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, సీఎం చంద్రబాబుకు పెనుకొండ నియోజక వర్గ ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్ననాటి నుంచే సామాజిక సేవల పట్ల ఆసక్తి ఉండే చంద్రబాబునాయుడు రాజకీయ ప్రవేశం చేశారన్నారు.



1978లో చంద్రగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారని, తన 28వ ఏటే ఆనాటి ముఖ్యమంత్రి అంజయ్య మంత్రి వర్గంలో సాంకేతిక విద్య, సినిమాటోగ్రఫీ మంత్రిగా తనదైన ముద్ర వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ టీడీపీని ప్రారంభిస్తే, క్షేత్రస్థాయిలోకి పార్టీని తీసుకెళ్లి బలోపేతం చేసిన ఘనంగా సీఎం చంద్రబాబుదేనన్నారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. సీఎం చంద్రబాబు అంటేనే నీతి నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరన్నారు. సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తోనే ఏపీకి అత్యధిక పెట్టుబడులు, భారీ పరిశ్రమలు తరలొస్తున్నాయన్నారు. పెనుకొండలో అంతర్జాతీయ పరిశ్రమ కియా ను స్థాపించి, లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ, ఏపీని నెంబర్ వన్ తీర్చిదిద్దుతున్నారన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో సీఎం చంద్రబాబుదే ప్రధాన పాత్ర అని అన్నారు. ఒకవైపు రాయలసీమను సస్య శ్యామలం చేస్తూనే పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్



హబ్ గా, డ్రోన్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం, ఆయన క్యాబినెట్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం తన పూర్వ సుకృత మన్నారు. **వైసీపీ బెదిరింపులకు భయపడం**జగన్, వైసీపీ బ్యాచ్ బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. వాళ్లలాగ దోచుకోవడం, దాచుకోవడం, నేరాలకు పాల్పడడం తమకు చేతకాదన్నారు. తామెనాడూ అవినీతికి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. సీఎం చంద్రబాబు చూపిన మార్గంలో క్రమశిక్షణతో పయనిస్తూ, ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు. జగన్ కు, వైసీపీ బ్యాచ్ కు బెదిరింపులకు పాల్పడడం అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను, అధికారులను, చివరికి ప్రజలను కూడా బెదిరిస్తూ, రాజకీయాలు చేస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీఐకి స్పందించని వేముల మండల ఎంపీడీఓ కార్యాలయం

- గడువు ముగిసినా సమాచారం ఇవ్వని వైనం..
- హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్
- అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి
- చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక




**పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 20:-**సమాచారం హక్కు చట్టం కింద సమర్పించిన దరఖాస్తుకు స్పందన లేకపోవడంతో వేములలో ఎంపీడీవో కార్యాలయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫిబ్రవరి 21న వివిధ అంశాలపై సమాచారం కోరుతూ దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు చట్టబద్ధ గడువు దాటినా ఇప్పటికీ సమాచారం అందించలేదని ఆరోపణలు ఉన్నాయి.హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రజలకు సమాచారం ఇవ్వడం చట్టబద్ధ హక్కు అని తెలిపారు. గడువు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం సరైంది కాదన్నారు.సమాచారం ఇవ్వడంలో పారదర్శకత లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటూ, "సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు..? ఏమి దాచిపెడుతున్నారు..?" అంటూ అధికారులను ప్రశ్నించారు.ఇకనైనా పూర్తి వివరాలు వెల్లడించాలని, లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వేములలో సంబరాల సందడి..చంద్రబాబు బర్త్‌డే.


### చంద్రబాబు 76వ పుట్టినరోజు
### సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
### నాయకుల సమక్షంలో కేక్ కటింగ్
### కార్యకర్తలకు మార్గదర్శక సందేశం

**వేముల మన జనప్రగతి ఏప్రిల్ 20:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజును టిడిపి శ్రేణులు నాయకులు మండలంలో ఘనంగా నిర్వహించారు.వేముల మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి,పేర్ల శేషారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య,మండల కస్టర్ కో కన్వీనర్ కూనపూరి శివరామ్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..19952004 కాలంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తీసుకున్న పరిపాలనా



సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసాయని పేర్కొన్నారు.1999లో ఐటి విధానాలను ప్రవేశపెట్టి హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటి కేంద్రంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తుచేశారు.20142019 మధ్య ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగంగా రాజధాని అభివృద్ధి, పోలవరం వంటి నీటి పారుదల ప్రాజెక్టులు, రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్ జి టి) వ్యవస్థ (2016) ప్రారంభం వంటి చర్యలు పాలనలో పారదర్శకతను పెంచాయని తెలిపారు.రైతులకు సాంకేతిక సేవలు,మహిళల స్వయం సహాయక సంఘాలకు మద్దతు,యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడ్డాయని చెప్పారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి పరిశ్రమల ప్రోత్సాహం పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల పెంపుపై ప్రత్యేక దృష్టినీ సాధించిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సొసైటీ అధ్యక్షుడు రాగిపిండి సుధాకర్ రెడ్డి,నాయిని చెరువు చైర్మన్ కూనపురి రాములు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్ర వర్ధన్ రెడ్డి,మండల క్లస్టర్ కో ఇన్చార్జ్ కూనపురి శివరాం,పోటు గంగా భాస్కర్,లోకేపల్లి మల్లికార్జున్రెడ్డి,ఓబుల్ రెడ్డి యాదవ్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి: జిల్లా జాయింట్ కలెక్టర్



**కడప మన జనప్రగతి ఏప్రిల్ 20:-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా .నిధి మీనా అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ తో పాటు ఇంచార్జి డి ఆర్ ఓ వెంకట పతి,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు.ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలాఅర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగాపరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

# సమసమాజ స్థాపకులు.. గొప్ప సంఘ సంస్కర్త బసవన్న

### బసవేశ్వరుడి జయంతి వేడుక సభలో
### ఇంచార్జి డీఆర్వో వెంకటపతి

**కడప మన జనప్రగతి ఏప్రిల్ 20 :-** వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచివేసి, ఒక సమ సమాజాన్ని స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వరుడు (బసవన్న) అని.. ఆధునిక సమాజానికి ఆయన చరితం ఆదర్శనీయం అని ఇంచార్జి డీఆర్వో వెంకటపతి అభివర్ణించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సభాభవన్ లో యువజన సంక్షేమ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో... సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త బసవేశ్వరుడి జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో వెంకటపతి మాట్లాడుతూ.. మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా ప్రతి ఏడాది నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఏడాది వైశాఖ మాసం మూడవ రోజును ఆయన జన్మదినంగా చరిత్ర పరిగణించడం జరిగిందని.. ప్రస్తుతం బసవేశ్వరుని జయంతి వేడుకను జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆయన చెప్పిన వాక్కులు.. నేటి సమాజానికి ఆదర్శనీయం అన్నారు.హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు (11341196) ఒకరని.. సమాజంలో అందరూ సమానమేనని సత్యాన్ని ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పిన సంఘ సంస్కర్త అన్నారు. అందుకే ఆయనను.. బసవన్న, బసవుడు, విశ్వగురు అని పలువురు సామాజిక సంఘ పెద్దలు పిలుస్తారన్నారు. సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన



అభ్యుదయ వాది.. బసవేశ్వరుడు లింగాయత ధర్మాన్ని స్థాపించారన్నారు. కర్ణాటక రాష్ట్రం బాగేవాడిలో జన్మించిన బసవేశ్వరుడి తంద్రిదండ్రులు మాదిరాజు, మాదాంబలు... ఉపనయనం చేస్తున్న తల్లిదండ్రులను వదలి కూడలసంగమ అనే పుణ్యక్షేత్రం దగ్గరకు చేరి.. అక్కడ ఉన్న సంగమేశ్వరుణ్ణి నిష్ఠతో ధ్యానించాడు. చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అభ్యసించిన ఆయన 12వ శతాబ్దంలోనే కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా స్థానం సంపాదించారు. అనతి కాలంలోనే భాండాగారానికి ప్రధాన అధికారిగా పదోన్నతి పొంది భండారీ బసవడుగా ఖ్యాతిని పొందాడు. బసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో "లింగాయత ధర్మం"గా స్థిరపడింది. తెలుగులో సోమనాథుడు బసవపురాణం రాశారని.. శివుడే సర్వేశ్వరుడన్న విశ్వాసంతో శివతత్వ ప్రచారానికి పూనుకున్నారని.. అలా లింగాయత మతానికి బీజాలు వేశారన్నారు. అప్పట్లో ఆడవారికి, దళితులకు ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు ఉండేవి కావని.. అలాంటి కాలంలో బసవన్న సమాజంలో అణగరిన వారికి, మహిళలకు అన్ని హక్కులు కల్పించారన్నారు. వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచివేసి, ఒక సమాజాన్ని స్థాపించాడు. మానవతావాది, సంఘ సంస్కర్త అయిన బసవేశ్వరుడు.. కుల, మత వర్ణ, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. ఆ వ్యవస్థను రూపుమాపడానికి క్రీస్తు శకం 12వ శతాబ్దంలోనే పోరాటాన్ని సలిపిన సాంఘిక విప్లవకారుడు అన్నారు. బూజుపట్టిన మూఢాచారాలకు, సంప్రదాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగరేసిన మొదటి సంఘ సేవకుడుగా బసవేశ్వరుడు ప్రాచుర్యం పొందారన్నారన్నారు.డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామీ, శివరామిరెడ్డి, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యాలక్ష్మి, డిపివో వెంకట సుబ్బయ్య, టూరిజం అధికారి సురేష్ కుమార్, లింగాయత్ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174